01ATP01F_01ATP01F.qxd 01-12-2023 PM 10:53 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 02 డిశంబర్ 2023 పేజీలు : 04

హిందూపురంలో మహిళా రాజ్యం

- కురుబ, బోయ, ముస్లింలకు ముఖ్య పదవులు - ఇది జగన్ సామాజిక సాధికారత మార్క్

కురుబ దీపిక, వైసిపి ఇన్‌చార్జ్ , బోయ ఇంద్రజ,మున్సిపల్‌చైర్‌పర్సన్, ఫిర్దోస్‌భాను,మార్కెట్‌యార్డుచైర్‌పర్సన్

హిందూపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

సామాజిక సాధికారతను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆచరణలో అమలు చేస్తున్నాడా అన్న ప్రశ్నకు సమాధానంగా హిందూపురంలో మూడు ముఖ్య పదవులు ఆ వర్గాలకే కట్టబెట్టి చేతల్లో చేసి చూపించారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గంలో ప్రధాన సామాజిక వర్గాలైన కురుబ, బోయ, ముస్లింలకు కీలక పదవులైన వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్, మున్సిపల్‌చైర్‌పర్సన్, మార్కెట్‌యార్డుచైర్‌పర్సన్‌లను ఆ పార్టీ అధిష్టానం కేటాయించింది. మూడు పదవుల్లో కూడా మహిళలనే కూర్చోబెట్టడం హిందూపురం రాజకీయాల్లో ఒక సంచలనం అని చెప్పవచ్చు. వైసిపి నియోజవకర్గం ఇన్‌చార్జ్ పదవిలో కురుబ దీపికవేణును 5 నెలల క్రితం వైసిపి అధిష్టానం నియమించింది. అంతకుముందే మున్సిపల్‌చైర్‌పర్సన్ పదవికి బోయ వర్గానికి చెందిన ఇంద్రజ శ్రీనివాస్‌ను ఎంపిక చేసింది. తాజాగా హిందూపురం వ్యవసాయమార్కెట్‌యార్డు చైర్‌పర్సన్‌గా ఆర్‌కె ఫిర్దోస్‌భాను ఖలీల్ ప్రమాణస్వీకారం చేశారు. పైన పేర్కొన్న ఈ ముగ్గురు మహిళలు కొత్తగా రాజకీయాల్లోకి రావడం, ఆ వెంటనే ముఖ్య పదవులు వరించడం విశేషం. బెంగుళూరులో ఎంసిఎ చదివి ప్రొఫెసర్‌గా పని చేసిన కురుబ దీపికకు అనూహ్య రాజకీయ పరిణామాల నేపథ్యంలో హిందూపురం వైసిపి ఇన్‌చార్జ్ పదవి లభించింది. రానున్న ఎన్నికల్లో హిందూపురం వైసిపి ఎమ్మెల్యే టికెట్ కేటాయించినట్లు ఇప్పటికే అధిష్టానం ప్రకటించిన నేపథ్యంలో ఆ దిశగా ఆమె పార్టీలో చురుకైన పాత్రను పోషిస్తున్నారు. వైసిపి నేత తన భర్త గుడ్డంపల్లి వేణురెడ్డి సహకారంతో 2024 ఎన్నికల్లో టిడిపిని ఢీ కొట్టేందుకు సమాయత్తమవుతున్నారు. మరోవైపు బికాం మొదటి సంవత్సరం వరకు చదివి గృహిణిగా వున్న బోయ ఇంద్రజకు మున్సిపల్ కౌన్సిలర్ టికెట్ లభించడం, ఆ వెంటనే మున్సిపల్‌చైర్‌పర్సన్ పీఠం కూడా పొందడం చకచకగా జరిగిపోయాయి. తొలి రోజుల్లో కొంత తడబడినప్పటికి మున్సిపల్ పరిపాలనలో ఆమె సమర్థవంతంగా తనదైన ముద్ర వేసుకున్నారు. కాగా మార్కెట్‌యార్డుచైర్‌పర్సన్‌గా రెండు రోజుల క్రితం రాజకీయ జీవితంలో అడుగుపెట్టిన ముస్లిం మహిళ ఫిర్దోస్‌భాను ఖలీల్ తన పదవికి న్యాయం చేసి సమర్థతను నిరూపించుకునేందుకు సమాయత్తమవుతున్నారు. తమ సామాజిక వర్గానికి మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ పదవిని ఇచ్చి వైసిపి పార్టీ సముచిత గౌరవాన్ని ఇచ్చిందని ముస్లిం మైనార్టీల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఇదిలా వుండగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, రాయలసీమ వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ సారి హిందూపురం స్థానాన్ని ఎలాగైనా కైవశం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా బలమైన కులాలకు అగ్రపీఠం కల్పించారన్న అభిప్రాయాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

తాడిపత్రిలో మళ్లీ వేడెక్కుతున్న రాజకీయం

- సవాళ్లు.. ప్రతిసవాళ్లతో జెసి, పెద్దారెడ్డి వర్గాలు
- జెసి ఇల్లును ముట్టడిస్తామన్న పెద్దారెడ్డి వర్గీయులు
- చేతనైతే మా ఇంటి ముట్టడికి రావాలని జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రతి సవాల్



టిడ్కో ఇళ్ల ముట్టడికి తరలి రావాలంటూ టిడిపి వారు విడుదల చేసిన పోస్టర్

అనంతపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి-మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి వర్గాల మధ్య మళ్లీ సవాళ్లు.. ప్రతి సవాళ్లు మొదలయ్యాయి. రెండు వర్గాల సవాళ్లు.. ప్రతి సవాళ్లతో తాడిపత్రిలో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న టెన్షన్ వాతావరణం మళ్లీ చోటు చేసుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. తాడిపత్రిలోని పుట్లూరు రోడ్డులో జగనన్న లే ఔట్ల పథకం కింద గృహ నిర్మాణం పనులను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు గృహ నిర్మాణ శాఖ అధికారులు పరిశీలించారు. జగనన్న లే ఔట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశించారు. ఇదిలా ఉండగా టిడ్కో ఇళ్ల ముట్టడికి డిసెంబర్ 4న తరలి రండి అంటూ టిడిపి నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సోషియల్ మీడియాలో పోస్టర్ విడుదల చేసినట్లు తెలుస్తోంది. టీడీపీ వారు విడుదలచేసిన ఈ పోస్టర్‌పై వైసీపీ నాయకుడు కందిగోకుల మురళీ ప్రసాద్‌రెడ్డి స్పందిస్తూ తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంచి పనులు చేస్తుంటే జెసి ప్రభాకర్‌రెడ్డి అడ్డుకుంటున్నారని, ఇటీవల తాడిపత్రిలో సామాజిక సాధికర బస్సు యాత్ర విజయవంతం కావడంతో జెసి సోదరులకు నిద్ర పట్టడం లేదని ధ్వజమెత్తారు. డిసెంబర్ నెలాఖరులోపు టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించేందుకు ఎమ్మెల్యే నిర్మాణం పనులను వేగవంతం చేస్తుంటే ఆయనకు మంచి పేరు వస్తుందని టిడ్కో ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారని కందిగోకుల మురళీ వివరించారు. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి టిడ్కో ఇళ్ల ముట్టడి చేపడితే, తాము జెసి ప్రభాకర్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని సవాల్ చేశారు. దీనిపై మళ్లీ శుక్రవారం రాత్రి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వైసీపీ వారికి సవాల్ విసరడం చర్చనీయాంశంగా మారింది. వైసీపీ వారికి దమ్ముంటే మా ఇంటి ముట్టడికి రావాలంటూ కందిగోకుల మురళీ ప్రకటనపై మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సవాల్ విసిరారు. టిడ్కో ఇళ్ల లబ్దిదారులతో కలిసి తన ఇంటిని ముట్టడిస్తామని వైఎస్ఆర్‌సిపి నాయకులు చెబుతున్నారని తన ఇంటి వద్దకు వస్తే లబ్దిదారులకు ఇవ్వాల్సిన మొత్తాలను చెల్లించాల్సి ఉంటుందన్నారు. టిడ్కో ఇళ్లకు డబ్బులు కట్టిన వారికి ఎర్రగుంటపల్లి స్థలాలు ఇస్తామని అధికారులు చెబుతున్నారని, ఇక్కడ బబ్బులు కట్టిన వారికి అక్కడ ఎలా ఇస్తారో చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. టిడ్కో ఇళ్ల లబ్దిదారుల సొమ్మును ప్రభుత్వం వాడుకుందని నోటీసులు ఇవ్వకుండా 670 లబ్దిదారుల ప్లాట్లను రద్దు చేశారని జెసి ప్రభాకర్‌రెడ్డి వివరించారు.

రాజకీయాలు శాశ్వతం కాదు.. చేసిన మంచి పనులే శాశ్వతంగా నిలిచిపోతాయి

- పరిటాల సునీత పేరూరు డ్యాంకు నీళ్లు తెస్తాం.. తెస్తాం.. తెస్తాం.. అంటూ చెప్పిందే తప్ప తీసుకురాలేదు..
- మీ బిడ్డప్రకాష్‌రెడ్డి గెలిచిన తర్వాత తెచ్చి చూపించాడు.. - నేను ఎమ్మెల్యే కాకముందే ఉచితంగా 2వేల బోర్లు వేయించా..
- 20 టిడిపి కుటుంబాలు వైకాపాలోకి చేరిక - రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

ఎమ్మెల్యే పాల్గొన్న వివిధ కార్యక్రమాలలోని దృశ్యాలు

రాప్తాడు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

రాజకీయాలు శాశ్వతం కాదు అని చేసిన మంచి పనులు శాశ్వతంగా నిలిచిపోతాయని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం రాప్తాడు మండలం పుల్లలరేవు గ్రామంలో జగనన్న సంక్షేమ సదస్సు, గడపగడపకు మన ప్రభుత్వం, వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్లు, కాలువలు రెన్నెళ్లలో పూర్తి చేస్తాం.. ఒక కాలనీలో సంక్షేమ పథకాల ద్వారా 3 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం 3 లక్షలతో కాలువ నిర్మించలేదా..? ఒకసారి ఆలోచించండి ప్రతిపక్ష పార్టీ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి. 10 మంది రైతులకు బోర్లు అడిగారు వెంటనే వేయిస్తాం.. గ్రామ సైమైక్య భవనం లేదని చెప్పారు వెంనటే నిర్మాణానికి చర్యలు తీసకుంటాం. సచివాలయం పరిధిలో ఇప్పటి దాకా 39 క ఓట్ల రూపాయలను ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేకూర్చింది. నియోజకవర్గంలోని గ్రామంలో నైనా సమస్య ఉందంటే నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా.. పరిటాల సీనత పేరూరు డ్యాంకు నీళ్లు తెస్తా.. తెస్తా.. అనిచెప్పిందే తప్ప తీసుకురాలేదు. మీ బిడ్డ ప్రకాష్‌రెడ్డి గెలిచిన తర్వాత తెచ్చి చూపించాడు. మాట చెప్పిన తర్వాత కట్టుబడి ఉండాలి. నా తిప్పలు ఏమిపడ్డానో ఏమో పేరూరు డ్యాంకైతే నీరు తీసుసకొచ్చారు. ప్రభుత్వతో ఒక్క రూపాయి తీసుకోకుండా దాతల సహకారంతో 45 కాలువ తవ్వి నీళ్లు తీసుకొచ్చి నిరూపించా అన్నారు. నేను ఎమ్మెల్యే కాక ముందే ఉచితంగా 2వేల బోర్లు వేయించా, ఎమ్మెల్యే అనంతతర్వాత ప్రభుత్వంతో పాటు నేను సొంతంగా కలిపి మరో 2వేల బోర్లు వేయించా, రైతులకు సాయం చేసే విషయంలో తగ్గేదే లేదన్నారు.

20 కుటుంబాలు టిడిపి నుంచి వైసీపీలోకి చేరిక : పుల్లలరేవు రగామంలో తెలుగుదేశంపార్టీకి చెందిన 20 కుటుంబాలు ఎంఎల్ఎ తో పుదుర్తిప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులకు తాము ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు.

మరూరులో వెల్ నెస్ సెంటర్ ప్రారంభం:

మరూరు గ్రామంలో వెల్‌నెస్ సెంటర్‌ను ఎంఎల్ఏ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే సొంత నిధులతో వేయిస్తున్న ఉచిత బోర్లు ద్వారా లబ్ది పొందిన కనగానపల్లి మండల రైతులు శుక్రవారం అనంతపురంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఎమ్మెల్యేను సన్మానించారు. మాకు కొండంత అండగా నిలిచి ఎమ్మెల్యేను ఎప్పటికీ మరువం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎ ంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టరులు, గృహసారథులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రతి ఒక్కరికి విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ కార్యాలయంలోని స్పందన కేంద్రం వద్ద ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల అవగాహన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 1 నుండి ఫిబ్రవరివరకు నిరంతరాయంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతిఒక్కరికి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఎలాపనిచేస్తాయో సవివరంగా వివరించాలన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా, వారికి అవగాహన కల్పించేలా ఎన్నికల కమీషన్ ఆదేశాలతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యం త్రాలను జిల్లాలోని అనంతపురం, కళ్యాణదుర్గం, గుంతకల్లు ఆర్డీఒ కార్యాలయాలతోపాటు 5నియోజకవర్గ కేంద్రాల్లోని తాలూకా కార్యాలయాల్లో ఏర్పాటు చేయం జరిగిందన్నారు. ప్రజలంతా ఎలక్ట్రానిక్ ఓటింగ్ య ంత్రాలపై నిర్వహించే అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఓటు ఎలా వేయాలో తెలుసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఆర్డీఒలు గ్రంధి వెంకటేష్, శ్రీనివాసులురెడ్డి, ఇఆర్‌ఒలు సుధారాణి, వెంకటేశ్వర్లు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ భాస్కర్, స్పందన తహశీల్దార్ మారుతి, డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, ఎలక్షన్ డిటిలు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అసమర్థత వల్లే నాగార్జున సాగర్ వివాదం

- మరో ఐదేళ్ల సుభిక్ష పాలన కోసం సీఎం జగన్‌కు అండగా నిలుద్దాం
- గతానికి.. ఇప్పటికీ.. తేడాలు గమనించి నిర్ణయం తీసుకోండి - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



ప్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంత

వైసీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మేయర్ వసీం

అనంతపురం సిటీ, డిసెంబర్ 1 ప్రభాతవార్త

గతంలో చంద్రబాబునాయుడు అసమర్థత వల్లే నేడు నాగార్జున సాగర్ డ్యాం నీటి వివాదం ఎదుర్కోవాల్సి వస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. నగరంలోని కోవూరు నగర్, హమాలీ కాలనీల్లో శుక్రవారం వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన వైసీపీ జెండాలను ఆవిష్కరించి అనంతరం సచివాలయాల పరిధిలో ప్రజా సంక్షేమానికి వెచ్చించిన నిధులను వివరించే ప్లెక్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలోనూ జరగని రీతిలో అభివృద్ధి, సంక్షేమ పాలన రాష్ట్రంలో కొనసాగుతోందన్నారు. టిడిపి పాలనలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీల దయా దాక్షిణ్యాల మీద ఆదారపడే పరిస్థితి ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాలెంటీర్, సచివాలయాల వ్యవస్థను తీసుకొచ్చి అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను గడప వద్దకే అందిస్తున్నారన్నారు. టిడిపి ప్రభుత ంలోనే ఉన్న బడ్జెట్ నేడు కూడా ఉందని, నేడు ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా నేరుగా నగదు చేరుతుంటే నాడు టీడీపీ పాలనలో బడ్జెట్ ఎక్కడకు వెళ్లిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగుతుంటే ఓ ర్వలేని ప్రతిపక్షాలు కుట్రలకు తెరలేపుతున్నారన్నారు. అందులో భాగంగా రాష్ట్ర విభజన చట్టాల మేరకు కృష్ణ జలాలను ఏపికి 66 శాతం, తెలంగాణకు 34 శాతం నీటి వాటా కేటాయించారన్నారు. ఏపి పరిధిలో 13 గేట్లు ఉన్నాయని, వాటి ద్వారా రాష్ట్రానికి అందాల్సిన నీరు కూడా తెలంగాణ నేతల స్వార్థం వల్ల అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితి వల్ల రాయలసీమలో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నీటిని వాడుకునేందుకై నాగార్జున సాగర్ ప్రాజెక్టులో మన రాష్ట్ర పరిధిలో 13 గేట్లను స్వాధీనం చేసుకుని నీటి విడుదల చేపడితే దానిని సమర్థించాల్సిన ప్రతిపక్షాలు విమర్శలు చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ఓటుకు నోటు కేసులో చిక్కుకుని రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి తెలంగాణ నుంచి తోక ముడిచి పారిపోయి వచ్చారని విమర్శించారు. నీటి సమస్య విషయంలో కేంద్రం కూడా స్పందించక పోవడం వల్లే తప్పనిసరి పరిస్థితుల్లో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని వాడుకున్నారన్నారు. ఈ విషయంలో టిడిపి, బిజెపి జనసేన, సిపిఐ పార్టీలు ప్రభుత్వానికి మద్దతు గా నిలవాల్సిందిపోయి ప్రభుత్వాన్ని తప్పుబట్టేలా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. నాగార్జున సాగర్‌ప్రాజెక్టుపై తమ హక్కులను ప్రజా స్వామ్య పద్ధతిలోనే కాపాడుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలనతోపాటు రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజలంతా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని రానున్న రోజుల్లో మరోమారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కొనసాగాలే అండగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్‌ఓబిరెడ్డి, కార్పోరేటర్లు మీనాక్షమ్మ, అనీల్‌కుమార్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, సంపంగిరామాంజినేయులు, బాబాఫకృద్దీన్, కమల్‌భూషణ్, రహంతుల్లా, జెసిఎస్ కన్వీనర్లు మీరా రామకృష్ణరెడ్డి, చింతకుంట మ ధు, క్లస్టర్ కన్వీనర్ మధుసూధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, వైసీపీ నేతలు మహానందరెడ్డి, నాగార్జునరెడ్డి, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా సవరణపై ప్రత్యేక శిబిరాలు

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తదితరులు

శ్రీసత్యసాయిజిల్లా,డిసెంబర్ 01, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాల యందు ఈ నెల 2,3 తేదీలలో ముసాయిదా ఓటర్ల జాబితా సవరణపై ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో నేటి వరకు పెండింగ్‌లో ఉన్న ఫారమ్‌లు, 18-19 యువ ఓటర్ల నమోదు, అనామిలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాలో ఓట్ల చేర్పులు, తొలగింపు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, పెండింగ్ ఎపిక్ కార్డుల జనరేషన్, పంపిణీ, పిఎస్ఇలు, డిఎస్ఇలు, నోడల్ అధికారుల నియామకం, ఓటర్ల చేర్పులు,తొలగింపులు తదితర అంశాలపై రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో శ్రీసత్యసాయి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, సంయుక్త కలెక్టర్ టిఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్, డిఆర్ఓ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ నియోజకవర్గ ఈఆర్‌ఓలను ఉద్దేశించి మాట్లాడుతూ, ముసాయిదా ఓటర్ల జాబితాలో ఒకేరకమైన ఫోటోలు, ఒక ప్రాంతం నుండి ఇంకో ప్రాంతానికి మారిపోయినవి, మృతులు, ఒక ఇంటి నెంబర్‌పై 10 కంటే ఎక్కువ ఓట్లు, ఒకే వ్యక్తిపేరున రెండు మూడు అంతకన్న ఎక్కువ ఓట్లు ఉండడం, లాంటి సిమిలర్ ఓట్ల తొలగింపునకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితాలో రూపకల్పనలో బాధ్యతాయుతంగాకృషి చేయాలని, శని, ఆదివారాలలో ప్రతి పోలింగ్ కేంద్రంలో తప్పనిసరిగా ముసాయిదా ఓటర్ల జాబితాపై బిఎల్ఓలతో ప్రత్యేక శిబిరం నిర్వహించాలన్నారు. అభ్యర్థనలు, తొలగింపులు, కొత్తఓటర్ల నమోదు, అభ్యంతరాల నిమిత్తం అందిన దరఖాస్తుల వివరాలను రిజిస్టర్‌లో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీల నుండి అందించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని,రాజకీయ పార్టీలతో తరచూ సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభ్యర్థనలు, అభ్యంతరాలను కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. అలాగే మీడియాలో వచ్చే వార్తలపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా 18,19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టి నమోదు చేయించాలని, ఇందుకుజిల్లాలో యువ ఓటర్ల నమోదు స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు. స్వీప్ కార్యక్రమాల షెడ్యూల్‌ను రూపొందించి జిల్లా కేంద్రానికి పంపాలని చెప్పారు. పిఎస్ఇ, డిఎస్ఇ జనరేషన్‌పై క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలన చేసి పరిష్కారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్‌డిఓలు, పుట్టపర్తి భాగ్యరేఖ, కదిరి వంశీకృష్ణారెడ్డి, ధర్మవరం రమేష్ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 01-12-2023 PM 10:47 Page 1

వైకాపా పాలనలో సుబిక్షం...కన్వీనర్

డి.హిరేహాళ్ డిసెంబరు 1 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా మండల కన్వీనర్

గత నాలుగున్నర సంవత్సరాల వైకాపా పాలనలో రాష్ట్ర ప్రజలు సుబిక్షంగా ఉన్నారని అర్హులందరు ఆర్థికంగా లబ్ది పొందారని వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి తెలిపారు. ఆయన శుక్రవారం డి.హిరేహాళ్ మండల పరిధిలోని నాగలాపురం సచివాలయం పరిధిలో సర్పంచి హనుమంతరెడ్డి, పరమేశ్వరప్పల ఆధ్వర్యంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ళ తిమ్మారెడ్డి, ప్రార్టీ శ్రేణులతో కలసి పాల్గొని ప్రసంగించారు. ఈ నేపథ్యంలో ముందుగా పార్టీ జండ ఆవిష్కరించి సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా నవరత్నాలతో కోటిమంది లబ్ది పొందారని అందుకే తిరిగి జగన్ రాష్ట్రంకు ముఖ్యమంత్రి కావాలన్న నినాదంతో ముందు కెళ్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేంగా అనేక పథకాలు అమలు పరుస్తూ రాష్ట్రాభివృద్ధి, ప్రజల ఆనందంకు చేయూతనిస్తూ సుపరిపాల అందిస్తూ సామర్థ్యం కలిగిన సి.ఎం.గా జగన్మఓహన్‌రెడ్డి ఖ్యాతి గడించి ప్రజల గుండేల్లో తన ధక్షతను సాటుకున్నారని ఆయన తెలిపారు. ప్రజలు ఆయన పాలనకు అండగా నిలువాల్సిన సమయం ఆసన్నమయిందని మీ ఓటు మీ రాజన్న బిడ్డను ఆశీర్వదిస్తూ రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డికి కూడ అండగా నిలువాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు, సర్పంచిలు మల్లికార్జున, శ్రీనివాసులు రెడ్డి, వైకాపానాయకుడు అంజిరెడ్డి, ఎంపీడీఓ ఎం.భాస్కర్‌బాబు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పించి కరిడి మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, విఆర్ఓ శివరాజ్, సచివాలయ సిబ్బంది, వైకాపా శ్రేణులు జిల్లా వైసీపీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు బసవరాజు, కోఆప్షన్ సభ్యులు అబీబుల్లా, సింగాడి జగదీష్, పులకుర్తి చంద్ర, నల్లబండ్ల వండ్రప్ప, నాగయ్య, గన్నిగౌడ్, పెద్ద ఆంజనేయులు, కల్యం సరేష్, గోవిందు, ఖాశీంపీర, శివకుమార్, రామలింగప్ప, రవికుమార్, తిమ్మనగౌడ్, టి.బసవరాజు, అంబరీష్, బోయవన్నూరుస్వామి, రమేష్, శంకరప్ప, మల్లేష్, వెంకటేశిరెడ్డి, కొమారి, గంగిరెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

పార్టీ జండ ఆవష్కరిస్తున్న వైకాపా శ్రేణులు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

డి.హిరేహాళ్ డిసెంబరు 1 ప్రభాతవార్త

చికిత్స పొందుతూ మృతి చెందిన బారికె శాంతప్ప(49)

మండల కేంద్రంకు చెందిన బారికె శాంతప్ప (49) రోడ్డు ప్రమాదంలో గాయపడి బళ్ళారి విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 20 రోజులుగా మృత్యువుతో పోరాడి చివరికి గురువారం రాత్రి మృతి చెందారు. డి.హిరేహాళ్ ఎస్.ఐ.రంగడు యాదవ్, కుటుంబ సభ్యులు వివరాల మేరకు మృతుడు బళ్ళారిలో లారీ డ్రైవర్‌గా పనిచేవాడని నవంబరు 10న డూటి ముగించుకుని స్వగ్రామం డి.హిరేహాళ్‌కు మోటారుసైకిల్‌పై వస్తుండగా మండల పరిధిలోని ఓబుళాపురం చెక్‌పోస్టు వద్ద ఫ్లైఓవర్ దాటుతుండగా మోటార్‌సైకిల్ అదుపు తప్పి కిందపడ్డాడు. సంఘటన గమనించిన ప్రయాణీకులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలంకు చేరుకున్న పోలీసులు బాధితుడిని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి చికిత్స కోసం బళ్ళారి విమ్స్‌కు తరలించినట్లు ఎస్.ఐ. తెలిపారు. గత 20 రోజులుగా కోమాలో ఉంటూ బళ్ళారి విమ్స్‌లో చికిత్స పొందుతూ మరణించాడని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్.ఐ.చెప్పారు.

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

బ్రహ్మసముద్రం డిశంబర్ 01 ప్రభాతవార్త,

అయిడ్స్ దినోత్సవంపై ర్యాలీ

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రాథమిక అరోగ్య సిబ్బందితో డాక్టర్ రాజేష్‌కుమార్ సిబ్బందితో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సంధ్భంగా ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.స్థానిక సర్కిల్‌లో మానవహారంగా నిలబడి ఎయిడ్స్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ రహిత సమాజంను చూడటానికి ప్రనతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

జలదితో ముగిసిన పోలేపల్లిలో గౌరమ్మ జాతర

బ్రహ్మసముద్రం డిశంబర్ 01 ప్రభాతవార్త,

ఊరేగింపులో గౌరిదేవి

మండలంలోని పోలేపల్లిలో గత మూడురోజులుగా గౌరిదేవి జాతరను ఘనంగా గ్రామ పెద్దలు నిర్వహించారు.జాతరలో భాగంగా శుక్రవారం అమ్మవారు గౌరిదేవిని ప్రత్యేక ఊరేగింపు మేళతాళాలతో భక్తులకు దర్శనమిస్తూ అమ్మవారి జలధికార్యక్రమంను నిర్వహించారు.అనంతరం బక్తాదులకు అన్నప్రాసం తీర్థప్రసాదాలతో గౌరిదేవి జాతరను ముగింపు కార్యక్రమంను గ్రామపెద్దలు నిర్వహించారు.

26,27వ వార్డుల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం...

రాయదుర్గం, డిసెంబర్ 01 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు..

పట్టణంలోని 26,27వ వార్డుల్లో ఆయా వార్డు కౌన్సిలర్లు ఫకృద్దీన్, లుబ్నా గజాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ అందించిన సంక్షేమ ఫలాల బోర్డును మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న ఫథకాల గురించి వివరించారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందించాడని, ఇలాంటి ముఖ్యమంత్రిని ప్రజలు మరోసారి ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, సీనియర్ కౌన్సిలర్ గోవిందరాజులు, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ శ్రీనివాసులు, మూర్కెట్‌యార్డు వైస్ ఛైర్మెన్ మేకల శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు వలీబాషా, శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ నెంబరఱ్లు, వైయస్ఆర్‌సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌ను ప్రారంభించిన వేణురెడ్డి

హిందూపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

పూజల్లో పాల్గొన్న వేణురెడ్డి

పట్టణంలోని పరిగి బస్టాండ్ వద్ద గల హిందూపురం మార్కెట్‌ను శుక్రవారం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక భర్త వేణురెడ్డి మార్కెట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ మార్కెట్‌లో వ్యాపారులు సుభిక్షంగా వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, మార్కెట్ కమిటీ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

హిందూపురం టౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

విరాళం అందచేస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

హిందూపురంలోని బెంగుళూరురోడ్డులో వెలసిన శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన కార్యక్రమానికి వైసిపి నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం 30,116 రూపాయలను అన్నదాన కమిటీకి విరాళంగా అందచేశారు. ఆలయ ఆవరణలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో తాను భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా వుందన్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన పూజల్లో ఆయన పాల్గొన్నారు. అదేవిధంగా అయ్యప్ప భక్తుల అన్నదానానికి విరాళం అందచేసిన కొండూరు వేణుగోపాల్‌రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వేణురెడ్డిని కలిసిన ఆర్య ఈడిగ గౌడ సంఘం సభ్యులు

హిందూపురం టౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

వేణురెడ్డికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న ఆర్య ఈడిగ గౌడ సంఘం ప్రతినిధులు

ఆర్య ఈడిగ గౌడ సంఘం నూతన సభ్యులు శుక్రవారం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక భర్త గుడ్డంపల్లి వేణురెడ్డిని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వేణురెడ్డికి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షులు కిరణ్‌కుమార్‌గౌడ్, గురుప్రతాప్‌గాంధీ, ప్రధాన కార్యదర్శి వినయ్‌కుమార్ గౌడ్, సంయుక్త కార్యదర్శి తిరుమలేష్‌గౌడ్, కోశాధికారి రవీంద్రనాథ్‌గౌడ్, గౌరవ సలహాదారుడు ఈడిగ రామకృష్ణప్ప, పుల్లారెడ్డి, హిందూపురం మున్సిపల్ 1వవార్డు కౌన్సిలర్ మల్లికార్జునగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

హిందూపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని బాలాజీ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రప్ప అన్నారు. ఎయిడ్స్‌డే సందర్భంగా శుక్రవారం స్థానిక బాలాజీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవిపై ప్రజల్లో అవగాహన కల్పించి నివారణ చర్యలు చేపట్టడమే వ్యాధి నిర్మూనలకు ఏకైక మార్గమని పేర్కొన్నారు. ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలియచేశారు.

ఎయిడ్స్ నియంత్రణపై ర్యాలీ

లేపాక్షి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రలైన లేపాక్షిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం ఆధ్వర్యంతో చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్‌వర్కర్ స్కీం నేతృత్వంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎయిడ్స్ నియంత్రణపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అనంతరం లేపాక్షి బస్టాండ్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట చిరంజీవి మాట్లాడతూ హెచ్ఐవి సోకిన వారి పట్ల వివక్షత చిన్నచూపు చూడరాదన్నారు. హెచ్ఐవి సోకకుండా వుండేందుకు అవసరమైన పలు జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా చైల్డ్‌లైన్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ జోనల్ సూపర్‌వైజర్ వెంకట్ మాట్లాడుతూ మనిషికి హెచ్ఐవి ఏ విధంగా సోకుతుందో వివరించారు. హెచ్ఐవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్‌బాష, ఉపన్యాసకులు హరిప్రసాద్, ఆదినారాయణ, కిష్టయ్య, పెద్దయ్య, శ్రీదేవి, శిరీష, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నేత వేణురెడ్డి నన్ను బెదిరించలేదు

- విలేఖరుల సమావేశంలో ఈడిగ రమేష్

లేపాక్షి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఈడిగ రమేష్

హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్త దీపికా భర్త వేణురెడ్డి తనను ఎలాంటి బెదిరింపులకు పాల్పడలేదని లేపాక్షి ఈడిగ రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లేపాక్షిలో ఈ విషయంపై రమేష్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం మైదుగోళం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు కల్లు అంగడి యజమాని మంజునాథ్ తనపై పలు ఆరోపణలు చేశారన్నారు. ఇందులో భాగంగా హిందూపురం నియోజకవర్గం వైకాపా నేత వేణురెడ్డి తనను వైసిపిలోకి చేరకపోతే తన కళ్లు అంగడిని మూసి వేయిస్తానని బెదిరించినట్లు మైదుగోళం మంజునాథ్ పేర్కొన్నారన్నారు. వైకాపా నేత వేణురెడ్డి తనకు ఇంతవరకు ఎలాంటి బెదిరింపులకు గురి చేయలేదన్నారు. వైకాపాలో చేరమని డిమాండ్ చేయలేదన్నారు. ఇంత వరకు తనకు వేణురెడ్డితో ప్రత్యక్ష పరిచయాలు కూడా లేవన్నారు. తమ కళ్లు అంగళ్లపై వేణురెడ్డి ఎలాంటి దాడులు చేయించలేదని రమేష్ పేర్కొన్నారు. అయితే మండలంలో తాము నిర్వహిస్తున్న కళ్లు అంగళ్లను వైకాపా నాయకుడు మైదుగోళం మంజునాథ్ బలవంతంగా స్వాధీన పరుచుకోవాలని వేణురెడ్డి పేరును అడ్డం పెట్టుకుని తమను బెదిరింపులకు గురిచేస్తున్నాడని ఈడిగ రమేష్ తెలిపారు. పలు సందర్భాల్లో మైదుగోళం మంజునాథ్ తాను వైకాపా నాయకులను నియోజకవర్గ సమన్వయకర్త భర్త తమ మాట జవదాటడని టిఎప్టి సభ్యులను బెదిరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఇంతవరుక కూడా మండల వైకాపా నాయకులతో కూడా తనకు ఎలాంటి సమస్య లేదని రమేష్ విలేకరులకు తెలిపారు.

డిసెంబర్ 1వ తేదీ నుండి జనవరి 10వ తేదీ వరకు నిత్య అన్నదానం...

శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో అన్నదానం ప్రారంభం...

కణేకల్లు, డిసెంబర్ 01 ప్రభాతవార్త:

అన్నసంతర్పణ చేస్తున్న స్వాములు...

మండల కేంద్రం చెరువుకట్ట రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం అన్నదాన సమితి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించి మాలవేసిన స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ రాయల్, కోశాధికారి బి.గోపాల్‌లు మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీ నుండి జనవరి 1వ తేదీ వరకు 41 రోజులు పాటు శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో అన్నదాన సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించబడునని తెలిపారు. ఈ నిత్య అన్నదానమునకు రూ.10,116 కమిటి వారు కట్టినచో వారి పేరు మీద స్వామికి అభిషేకాలు, ప్రతి సంవత్సరం ఒకరోజు వారి పేరు మీద అన్నదానం జరుపబడునని, ఏ మాల వేసిన స్వాములైనా కూడా కణేకల్లు అయ్యప్పస్వామి దేవాలయంలో ఈ అన్న దాన కార్యక్రమంలో పాల్గొనవచ్చునని, భక్తాదులు ఈ అన్నదాన మహా కార్యనికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు తిమ్మాలాపురం నాగభూషణ, జయ రాములు, నరసింహులు, నాగప్ప, గురుస్వామి చిక్కన్న, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

దర్గాహోన్నూరులలో దీపారాధనోత్సవం...

బొమ్మనహాళ్, డిసెంబర్ 01 ప్రభాతవార్త:

ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారు...

మండలంలోని ప్రసిద్ధి చెందిన దర్గాహోన్నూరు సర్మస్‌హుసేనీ స్వామి వారి ఉరుసు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో రెండవ దీపారాధనోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు వందలాది మంది భక్తులు నూనె వస్తువులతో దీపారాధాన చేపట్టారు. స్వామివారి దర్గా మొత్తం దీపం కాంతులతో వెలసిలింది. భక్తులు దీపాలు వెలిగిస్తూ స్వామి వారికి పూలమాలలు వేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులు మసీదులో చెక్కర చదివింపులు చేపట్టారు. వచ్చిన భక్తులకు కమిటి సభ్యులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను చేపట్టారు. నేడు స్వామివారి సవారి రాత్రికి జరుగుతుందని కమిటి సభ్యులు తెలిపారు. ఈ రుసులో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అపోహలు తొలగి అవగాహన పెంచుకోవాలి

గుమ్మఘట్ట, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యుడు రమేష్ అన్నారు. ఎయిడ్స్ డే సందర్భంగా శుక్రవారం మెడికల్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలోని మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎయిడ్స్ అంటు వ్యాది కాదన్నారు. మయూరి రోగాల భారిన ఎవరు పడకూడదన్నారు. హెచ్ఐవి సోకడానికి గల నాలుగు దశలను వివరించారు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. అందరి సహకారంతో ఎయిడ్స్ జీరో పర్సెంట్ నమోదయ్యేలా కృషిచేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ రాధాకుమారి, సిహెచ్ఓ మురళీధర్, సూపర్‌వైజర్ ఆదిభయమ్మ, ఫార్మసిస్ట్ మణిమళ, యుడిసి హేమలత, స్టాఫ్ నర్స కాంతమ్మ, ఏ ఎన్ఎంలు చెన్నమ్మ, సువర్ణ, రబియ జంసిద్ బేగం, ఎంఎల్‌హెచ్‌పిలు గౌరమ్మ, అనూష, ఆశాలు తిప్పమ్మ, వేదవతి, మల్లమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ మాధవిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బిటిపి పరిశీలన కార్యక్రమంకు తరలిరండి

- ఆర్‌సిపి డివిజన్ కార్యదర్శి ఆంజినేయులు

గుమ్మఘట్ట, డిసెంబర్ 1 ప్రభాతవార్త

డివిజన్ కార్యదర్శి ఎస్‌వి.ఆంజినేయులు

సోమవారం 4వ తేది జరగబోయే భైరవాని తిప్ప ప్రాజెక్టు పరిశీలన కార్యక్రమమునకు రైతులు పెద్ద ఎత్తున తరలిరండని రాయలసీమ కమ్యునిస్టు పార్టీ డివిజన్ కార్యదర్శి ఎస్.వి.ఆంజినేయులు తెలిపారు. మారుమూల ప్రాంతమైన కర్ణాటక సరిహద్దులో ఉన్నటువంటి భైరవాని తిప్ప ప్రాజెక్టు రెండు నియోజకవర్గాలకు సంబంధించిన రైతులకు సాగునీటిని అందిస్తూ పంటలు పండించే వారు అయితే వర్షాలు వస్తేనే ప్రాజెక్టు నిండి సాగునీటిని అందించి రైతులకు కరువు నుంచి తప్పించగలము కానీ వర్షాలు లేక ప్రాజెక్టున నీరు లేక బోర్లు వేసినా ఫలితం లేక రైతుల పంటలు ఎండి తీవ్రంగా నష్టపోతున్నారు. కాబట్టి ఉపాధిహామీ పథకం ద్వారా రైతులకు వారి పొలాల్లోనే పనులు చేసుకునే విధంగా పనులను కల్పించి రోజుకు కనీస వేతనం కల్పించి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు రాయలసీమ కమ్యునిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మబుల్ బాషా, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు తస్లిం, లక్ష్మిదేవి, భైరవాని తిప్ప ప్రాజెక్టును సోమవారం పరిశీలించనున్నారు. మండల వ్యాప్తంగా రైతులు తరలి రావాలని ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.

వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు అనుమతిని అందించండి....

రాయదుర్గం, డిసెంబర్ 01 ప్రభాతవార్త:

వినతిపత్రం అందిస్తున్న వాల్మీకి సభ్యులు...

పట్టణంలో మహర్షి వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అనుమతిని అందించాలని వాల్మీకి సంక్షేమ సేవా సమితి సెక్రెటరి ఎన్.టి సిద్దప్ప, వైస్ ప్రసిడెంట్ డాక్టర్ మల్లికార్జునలు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి మరియు మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డిలకు వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేసుకునేందుకు అనుమతిని అందించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. వాల్మీకి సంక్షేమ సేవాసమితి సభ్యులు విన్నపం మేరకు సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా వాల్మీకి సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరి వాల్మీకి పవన్, వార్డు కౌన్సిలర్లు పైతోట సంజీవ, వాల్మీకి పద్మజ, నాగరాజు, శేఖర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ గురించి చర్చించండి, అవగాహన కల్పించుకోండి....పోగ్రాం ఆఫీసర్ రవికుమార్.

కణేకల్లు, డిసెంబర్ 01 ప్రభాతవార్త:

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం...

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులచే పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల చే ఎయిడ్స్ ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ ఆఫీసర్ రవికుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వెడ్స్ ఎయిడ్స్ వ్యాధిపై మొహమాటం లేకుండా ప్రతి ఒక్కరూ చర్చించుకుని అవగాహన కల్పించుకోవడం ఎంతైనా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, అధ్యాపకులు రామాంజినేయులు, వెంకటేశులు, ప్రసాద్, ధనుంజయ, అన్వర్‌బాష, ఆంజి, సంపత్‌కుమార్, శైలజ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం

శెట్టూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి కె.మంజునాథ్

మండలం అయ్యగార్లపల్లి గ్రామ పంచాయితీలో శుక్రవారం ఉదయం 10 గటలకు వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ, ఉజ్వల పథకం, పీఎం కిసాన్, కెసిసి కార్డులు పంపిణీ, పిఎం అవాస్ యోజన, ఇతర కేంద్ర పథకాల గురించి అవగాహన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచు జడ్పిటిసి, వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఎంపిడిఓ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఎపిఎం వెలుగు, ఎపిఓ, సచివాలయం సిబ్బంది, వాలెంటీర్స్, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

మహిళల జీవితాల్లో వెలుగులు నింపనున్న చంద్రబాబు -ఉన్నం వరలక్ష్మి

శెట్టూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

పథకాల గురించి వివరిస్తున్న ఉన్నాం వరలక్ష్మి

మండలంలోని చిన్నంపల్లి తెలుగు దేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్ గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే భాగంగా తెలుగు మహిళ ఉన్నం వరలక్ష్మి, కుటుంబ సభ్యులు ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యతకను వివరిస్తూ మహిళలు ప్రతి ఇంటికి చీర, గాజులు, పసుపు కుంకుమలను, ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. అనంతరం ఉన్నం వరలక్ష్మి ప్రతి ఇంటికి వెళ్లి అందరితో అనేకమవుతూ వయోభారం పెన్షన్ దూరం, నిరుత్సాహంలో యువత, ఫీజుల భారం, వృద్ధాశ్రమంలో ఆర్థిక ఆసరా కరువు, మహిళలకు అందని ప్ర

దళితులపై దాడులను అరికట్టాలి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు అయినా దళితులపై దేశంలో ఏదో ఒక మూలన దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. అని దాడును అరికట్టే వాటిలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించడం లేదని రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న అన్నారు. ఆయన విలేకరులతో శుక్రవారం మాట్లాడుతూ.. కణేకల్ మండలం బెనేకల్ గ్రామంలోని దళితులను ఆలయ ప్రవేశం అగ్రవర్ణ కులాల వారు అడ్డుకొని దళితులపై విచక్షణ రహితంగా దాడులు చేయడంజరిగిందని తక్షణమే దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి దళితులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన అన్నారు. నింధితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. విహెచ్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతో పాటు ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, మహిళ మండల నాయకురాలు లక్ష్మిదేవి, ఎమ్మార్పి ఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

వంప్రపంచ ఎయిడ్స్‌దినోత్సవం పై ర్యాలీ

బుక్కరాయసముద్రం డిశంబర్ 1 ప్రభాతవార్త

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగ బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం అవగాహన ర్యాలీ మండల వైద్యాదికారి డాక్టర్ తహీరున్నిశా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి మండల తహశీల్దార్ కార్యాలయంవరకు నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లడుతూ ఎయిడ్స్ ఏవిధంగ వస్తుంది వాటిని ఏ విందగా నివారించుకోవచ్చునని తెలియజేశారు. ఎయిడ్స్ వ్యాధి అరికట్టడంలో తన వంతు పాత్ర నిర్వహించాలని అందరిచేత ప్రమాణం చేయించడం జరిగింది. ఎయిడ్స్ వ్యాది ఉన్న రోగుల పట్ల వివక్షత చూపకుండదన్నారు. హెచ్ ఐవి పాజిటివ్ ఉన్న రోగులకు ఏఆర్‌టి సెంటర్ ద్వారా ఉచితంగా అన్నిరకాల మందులు పొందవచ్చునన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమ ంలో సిహెచ్ఓ మోహన్‌రావు, పీహెచ్ఎన్ చెన్నమ్మ, సూపర్వైజర్ ఈశ్వ రమ్మ, హెల్త్ అసిస్టెంట్లు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ,సచివాలయం మహిళా ఆరోగ్యకా ర్యకర్తలు, వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

భయం గుప్పెట్లో ఉపాధ్యాయులు.. ఇదేం న్యాయం..? - ఫోర్టో నేతలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఫోర్టో (ఫోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్ ఆర్గనైజేషన్స్) పిలుపు మేరకు ఉపాధ్యాయులపై జరుగుతున్న మానసిక దాడికి వ్యతిరేకంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లకార్డుల రాష్ట్ర వ్యాప్త నిరసనలు మిన్నంటా యని రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ, ముఖ్య సలహాదారులు గాండ్లపర్తి శివాన ందరెడ్డి (ఎస్ఎల్‌టిఏ), జిల్లా చైర్మన్ లక్ష్మినారాయణ, నాయకులు వై.ఆదిశే షయ్య, వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులపై మానసిక దాడి జరుగుతోందని ఆరోపించారు. ఉపాధ్యాయులు భయభ్రాంతుల నీడన పయనిస్తున్నారని విమర్శించారు. రోజుకో జీవో, పూటకో ఉత్తర్వు, గంటకో గూగుల్ ఫామ్‌లతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని విశ్లేషించారు. రోజుకో అధికారి సందర్శి స్తూ ఒక్కో అధికారి ఒక్కో రకంగా పొంతన లేకుండా సూచనలు ఇస్తూ ఉపాధ్యాయులను గందర గోళంలోకి నెట్టి వేస్తున్నారని విశదీకరించారు. చిన్న, చిన్న విషయాలకే నేరుగా సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులు, చార్జ్ మెమోలు ఇస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విషయానికి ఉపాధ్యాయున్ని బాధ్యున్ని చేయడం మానుకోవాలన్నారు.

ప్లకార్డులతో నిరసన తెలియజేస్తున్న ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ

పిఏబిఆర్ ద్వారా తాగునీటితోపాటు సాగునీళ్లు అందించాలి - ఏపి రైతు సంఘం నాయకుల డిమాండ్

కూడేరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

పిఏబిఆర్ ద్వారా తాగునీటితోపాటు సాగునీరును, మండలంలోని అన్ని చెరువులకు నీరును వదలాలని శుక్రవారం కూడేరు మండల కేంద్రంలోని ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం కార్యాలయంలో పత్రికల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.గోపాల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కురుగుంట మనోహర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది వర్షాలు పడక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పిఏబిఆర్ ద్వారా త్రాగునీటితో పాటు సాగునీరు రైతులకు అందుబాటులో తెచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన హార్టికల్చర్, అగ్రికల్చర్ పంటలకు నష్ట పరిహారం చెల్లించాలి, కరువు సహాయక చర్యలు కింద తక్షణం ప్రత్యేక ప్యాకేజీని కేటాయించి రైతులను ఆదుకునే విధంగా సహాయక చర్యలు చేపట్టాలి, రైతుల రుణాల్ని రద్దు చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలి, వ్యవసాయ భూముల్లో సాగులో ఉన్న ప్రతి రైతుకు అసైన్‌మెంట్ కమిటీలో అర్హత కల్పించాలి, ఉరవకొండ నియోజకవర్గంలో నిలిచిపోయిన మెగా డ్రిప్ ఇరిగేషన్ పనులు ప్రారంభించి వాటి ద్వారా రైతులకు నీరు అందించాలి, రైతాంగ సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, రైతు సంఘం మండల కార్యదర్శి రమణ, మండల నాయకులు మల్లరాయుడు, భీమన్న, ఖాసీం పీరా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

3న ఎస్ఎంఎంఎస్ పరీక్ష

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఈ నెల 3న జరిగే ఎస్ఎం ఎంఎస్ పరీక్షను పకడ్బంగీగా నిర్వహించాలని డిఈఓ వి.నాగ రాజు, పరీక్షల విభాగం ఏసి గోవిందనాయక్ ఆదేశించారు. శుక్రవారం నగరంలోని పాత డీఈఓ ఆఫీస్‌లో ఎన్ఎంఎంఎస్ పరీక్షకు సంబంధించి సిఎస్, డిఓలతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.. ఈనెల మూడవ తేదీ ఎన్ఎంఎంఎస్ పరీక్షకు అనంతపురం జిల్లా వ్యాప్తంగా 13 సెంటర్లు ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు జరుగుతుందన్నారు. మొత్తం 2886 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఈ పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తే నాలుగు సంవత్సరాలు ఉపకార వేతనం రూ.48 వేల పొందవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హాల్ టికెట్లను ఆయా స్కూల్స్ హెచ్ఎంలు డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు వెంటనే అందజేయాలన్నారు. విద్యార్థులందరూ హాజరు అయ్యేలా చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రెటరీ పురుషోత్తం బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఇఓ వి.నాగరాజు

జాతీయ స్థాయికి జిల్లా ప్రాజెక్టు ఎంపిక

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి పోటీలు నవంబర్ 29, 30 తేదీల్లో విజయవాడలోని రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో కెఎల్ యూనివర్సిటీలో నిర్వహించారు. ఇందులో అనంతపురం జిల్లా నుంచి 7 ప్రాజెక్టులు పాల్గొనగా.. మాంటిస్సోరి ఎలైట్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఎన్‌సిఎస్‌సి జిల్లా కోఆర్డినేటర్ ఆనంద భాస్కరరెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్ మేడా ప్రసాద్ ఆధ్వర్యంలో మాంటి సోసఇ స్కూల్ విద్యార్థులు అన్విత, స్పందన పక్షులపై పట్టణీకరణ ప్రభావం అనే ప్రాజెక్టు, అందరి మన్ననలు పొంది జాతీయ స్థాయికి ఎంపిక చేయబడింది. ఎపిసిఓఎస్‌టి మెంబర్ క్రెటరీ అపర్ణ, స్కెర్ట్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, సికె ఎదాస్ అకాడమీ ట్రస్టీ ఉమా మోహన్‌లు ప్రత్యేకంగా అభినందించి, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వి.నాగరాజు విద్యార్థులను అభినందిస్తూ, జాతీయ స్థాయిలో సైతం అనం తపురం జిల్లా పేరు నిలబెట్టే విధంగా ప్రాజెక్టు ప్రజంటేషన్ చేయాలని ఆకాం క్షించారు. గైడ్ టీచర్ల గాయత్రి ఫయాజ్‌లను ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

ఆడుదాం ఆంధ్ర పోటీలను విజయవంతం చేద్దాం - ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, డిసెంబర్ 1 ప్రభాతవార్త

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరుతో పోటీలను నిర్వహిస్తోందని ఆ పోటీలను ప్రతి ఒక్కరూ విజ యవంతం చేసేందుకు కృషి చేయాలని ఎంపిడిఓ నిర్మలాకుమారి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ నిర్మలాకుమారి, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంఈఓ నరసింహరాజు, ఎంఈ ఓ-2 శివ ప్రసాద్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పంచాయితీ కార్య దర్శిలకు, పిడిలకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని వారు పేర్కొన్నారు. యువత ఇప్పుడే ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రార్ చేసుకోవాలని గ్రౌండ్‌లో మీ సత్తా చాటాలన్నారు. మీ ప్రతిభకు సరైన గుర్తింపు సంపాదించి రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారిగా ఇంత క్రీడా ఉత్సవం జరుగుతోంది కావున ఈ అవకాశాన్ని యువత వదులుకో రాదని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్య దర్శిలు, పిడిలు పాల్గొన్నారు .

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

సమావేశానికి హాజరైన పంచాయితీ కార్యదర్శిలు, పిఈటీలు

వైఎస్ఆర్సిపి హయంలోనే రుద్రంపేట పంచాయితీ అభివృద్ధి

అనంతపురం, డిసెంబర్ 01 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో వైఎస్సా ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తరువాతనే రుద్రంపేట పంచాయితీ ఎంతో అభివృద్ధి చెందిందాని జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనంత రూరల్ మండలం రుద్రంపేట సచివాలయం4లో వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నాయకులు నిర్వహించి వైఎస్సా ఆర్‌సిపి జెండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అనంత అర్బన్ నియోజకవర్గంలోని రుద్రంపేట గ్రామ పంచాయితీని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కనీవినీ విధంగా ఎంతో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికే మాత్రమే సాధ్యమైందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకవచ్చి కుల, మత, పార్టీలు చూడకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు. గతంలో టిడిపి పాలనలో చంద్రబాబునాయుడు చేసిన మోసాలు మాత్రమే మనకు సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు. ఇంత మంచి చేస్తూన్న సిఎం వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి మరోసారి సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డినే చేసుకుందామని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయి తీ కార్యదర్శి హిదయతుల్లా, ఎంపిటి సిలు నారాయణమ్మ, మహబూబ్‌బీ సాధిక్, క్లస్టర్ కన్వీనర్ హుసేన్, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కృష్ణవేణి, నాయకులు మల్లెల వేణుగోపాల్, నవీన్, రామ్మూర్తి, నారాయణ రెడ్డి వడ్డే సుధాకర్, రాజునాయక్, లక్ష్మినారాయణరెడ్డి, అక్కులప్ప, వెం కటేష్, పరందామ, విజయ్‌కుమార్, చెన్నకేశవులు, వెంకటరాముడు, పద్మావతి, అక్కమ్మ, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రుద్రంపేట సచివాలయం4లో సం క్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం.

వైకాసా జెండా ఎగువవేస్తున్న నాయకులు.

వైఎస్ఆర్ భీమా తక్షణ సహాయం పంపిణీ

శింగనమల, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామానికి చెందిన బాల అంకన్న ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని శుక్రవారం సచివాలయ సిబ్బంది పరామర్శించి ప్రభుత్వం తక్షణ వైఎస్ఆర్ బీమా సహాయం రూ.10వేలు నగదును అందించారు. ఈ కార్యక్రమంలో సోషియల్ వెల్ఫేర్ అధికారి పవన్‌కుమార్‌రెడ్డి, వాలెంటీర్ మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ భీమా అందజేస్తున్న దృశ్యం

స్పానిష్ లాంగ్వేజ్ క్వాలిఫై విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫారెన్ లాంగ్వేజ్ కోర్స్‌లలో స్పానిష్ మొదటి బ్యాచ్‌లో క్వాలిఫై అయిన విద్యార్థులందరికీ శుక్రవారం చైర్మన్ దంపెట్ల శివ, ట్రస్టీ లావ ణ్య మాధురి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శివ మాట్లాడుతూ.. స్పానిష్ లాంగ్వేజ్ నేర్చుకోవడం వల్ల ఉపాధి అవకాశాలు ఎంతో మెరుగుపడతాయన్నారు. స్పానిష్ భాషపై పట్టు సాధించి మెరుగైన ఉపాధి అవకాశాలను పొందాలని ఆయన విద్యా ర్థులకు సూచించారు. కార్యక్రమంలో స్పానిష్ లాంగ్వేజ్ ఫ్యాకల్టీ అభిషేక్, ట్రస్ట్ కోఆర్డినేటర్ రామాంజి తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను చూపుతున్న విద్యార్థులు

ఓటు హక్కు తనిఖీ చేసుకో మీ భవిష్యత్తు కాపాడుకో..

శింగనమల, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఓటు హక్కును తనిఖీ చేసుకో మీ భవిష్యత్తును కాపాడుకో కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలో వారి కుటుంబ ఓట్లు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సి.వెంకటేష్, ఎన్.శంకర్, బోయ సత్యనారాయణ, చిన్న ఎరిస్వామి, మాజీ డీలర్, జడేజా, పాపన్న, మసూద్, వీరాంజి, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను పరిశీలిస్తున్న టిడిపి నేతలు

ఆర్థిక సాయం అందించిన బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఇటీవల మండల కేంద్రంలో అనారోగ్యంతో టిడిపి కార్యకర్త కొలాప్పురి రామాంజినేయులు భార్య, మరో టీడీపీ కార్యకర్త ఖరీమ్‌లు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు తన అనుచరులతో ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సి.వెంకటేషులు, బోయ సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ, ఎన్.శంకర్, వీరాంజినేయులు, చిట్టిపుట్టి, జడేజా, చిన్న ఎరిస్వామి, మసూద్, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

నిశ్శబ్దాన్ని చేదిద్దాం.. హెచ్ఐవిని నిర్మూలిద్దాం - ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణరెడ్డి

పామిడి, డిసెంబర్ 01 ప్రభాతవార్త

నిశబ్దాన్ని చేదిద్దాం.. హెచ్ఐవి పై చర్చిస్తూ వ్యాధి నిర్మూలనకు మనందరం బాద్యతగా ముందుకు సాగుదామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురష్కరించుకుని శుక్రవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణరెడ్డి ఆద్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యా ర్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై అవగాహణ లేకపోవటం కారణంగా అనేకమంది జీవితాలు అతాలాకుతలం అవుతు న్నాయని వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. యువతా మేలుకో.. హెచ్ఐవి గురించి తెలుసుకో.. ఎయిడ్స్ వ్యాధిని దూరం పెడుదాం.. వ్యాధిగ్రస్థున్ని ఆదరిద్దాం.. అవగాహణ ఉన్నా ఆచరణ లేకుంటే హెచ్ఐవి సోకుతుందన్నా.. హెచ్ఐవి ఉందని భయపడకన్నా.. ఏఆర్‌టిలో మందులు దొరుకునన్నా.. రక్తదానం చేయండి.. హెచ్ఐవిని నివారించండంటూ నినా దాలతో హోరెత్తించారు. హెచ్ఐవి భూతం వేశాదారణ ర్యాలీలో పలువురిని ఆకటుకుంది. ఈకార్యక్రమంలో కళాశాల అద్యాపకులు అక్కులన్న, గోపి, లోకబాంధవ, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

.విద్యార్థులలో కలిసి ర్యాలీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణరెడ్డి.

బహుజనుల జిల్లా న్యాయ వాదుల అధ్యక్షురాలుగా ఎస్.పద్మావతి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కుందుర్పి ఎస్సీ కాలనీ స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్.నాగేంద్ర చెల్లెలు ఎన్.పద్మావతికి బహుజనుల అడ్వకేట్ జిల్లా అధ్యక్షురాలు రావడం ఎంతో గర్వించ దగ్గ విషయమని ఎంపిపి కమల నాగరాజు పేర్కొన్నారు. నిన్నటి రోజు గుంటూరు నగరంలో నిర్వహించిన బహుజనుల న్యాయవాదుల సదస్సులో అనంతపురం జిల్లా బహుజనుల అధ్యక్షురాలుగా అడ్వకేట్ ఎన్.పద్మావతిని ఎంపిక చేయడం పట్ల గ్రామ సర్పంచులు గంగాధర్, విజయ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్ లింగప్ప, మాజీ జడ్పిటిసి రాజగోపాల్, జిల్లా ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు వైబి.ఓబయ్య, కరిగాన పల్లి మాజీ సర్పంచు తిప్పేస్వామి, మాజీ ఎంపిటిసి తిప్పేస్వామి, ఎమ్మార్పి లక్ష్మ ణమూర్తి, వై.నారాయణస్వామి, బ్యాంకు నాగరాజు, నిజపల్లి బాబు, డిఎం నరసింహమూర్తి, వార్డు మెంబర్, వైబి.దుర్గమ్మ, వార్డు మెంబర్ బండి రఘు, స్కూల్ కమిటీ చైర్మన్ నాగేంద్ర, కన్వీనర్ సురేష్, డీలర్ తిప్పయ్య, హనుమేష్, బాలు, శ్రీనివాసులు, బి.హనుమంతరాయుడు, హర్షం వ్యక్తం చేశారు.

ఈ నెల 8న నిర్వహించే బైక్ ర్యాలీ విజయవంతం చేయండి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

కావాలి రఘువీరా రావాలి రఘువీరా అంటూ భారీ ఎత్తున ర్యాలీతో నీలకంఠాపురం కుందుర్పి మండలం కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున ఈ నెల 8వ తేదిన తరలి రావాలని కుందుర్పి మండల కళ్యాణదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ కోఆర్డినేటర్ నెంబర్ గౌని తిప్పేస్వామి ఆద్వర్యంలో, కుందుర్పి టౌన్ కన్వీనర్ ఏ మంజునాథపై హెచ్.రామాంజినేయులు డిసిసి నెంబర్ కలిసి బైక్ ర్యాలీని ఏర్పాటు చేసి మండల్‌కాంగ్రెస్ అభ్యర్థులు కార్యకర్తలు సూచించారు. కదిలి రావాలని మా మనవి చుట్టుపక్క మండలం మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీకి పాల్గొనాలని విన్నవించారు. కుందుర్పి మండలం గ్రామంలో ఉండు కే.లోకేష్ మరిస్వామి, పూజారి రామాంజినేయులు, ఇ.పార్వతమ్మ, అందరూ కలిసి 8వ తేదీ బైక్ ర్యాలీతో నీలకంఠాపురంకు చేరుకోవాలని కోరుతున్నామన్నారు.

ఆడుదాం ఆంధ్ర 15తేది నుండి ప్రారంభం..ఎంపీడీఓ

బుక్కరాయసముద్రం డిశంబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం డిశంబర్ 15 నుండి 20వరకు సచివాలయం స్థాయిలో ఆటలు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తేజోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగ వారు తెలియజేస్తు ఆటల పోటీల్లో పాల్గొనే వారు 15 సంవత్సరాల పై నుండి 60 సంవత్సరాలోపు వయస్సు గల యువతి. యువకులు వారి పరిదిలోని గల గ్రామ సచివాలయాల్లో క్రీడల్లో ఆసక్తిగల వారి పేర్లను నమోదు చేసుకోగలరు. కబడి, కోకో, క్రికెట్, వాలీబాల్, ఆటలకు ఆసక్తిగల యువతి, యువకులు వెంటనే పేర్లు నమోదుచేసుకోవచ్చు, నమోదు చివరితేది డిశంబర్ 10లోపు, సచివాలయం పరిదిలో గెలుపొందిన వారికి మండల స్థాయిలో, మండల స్థాయిలో గెలుపొందినవారికి నియోజకవర్గం స్థాయిలో, నియోజకవర్గం స్థాయిలో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో, జిల్లా స్థాయిలో గెలుపొందినవారికి రాష్ట్రస్థాయిలో క్రీడలు నిర్వహించబడునని, ప్రభుత్వం క్రీడాకారులకు కావలసిన సామాగ్రిలు ఏర్పాటు చేసింది, ఈ అవకాశాన్ని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనల పట్ల అవగాహన కలిగి ఉండాలి - జెవివి రాష్ట్ర మాజీ కార్యదర్శి మురళీధర్

మాట్లాడుతున్న జెవివి రాష్ట్ర మాజీ కార్యదర్శి మురళీధర్

అనంతపురం అర్బన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

సమాజంలో నెలకొని ఉన్న మూఢాచారాలను వ్యతిరేకిం చాలంటే విద్యార్థులకు ఇప్పటి నుంచే శాస్త్రీయ ఆలోచనల పట్ల అవగాహన అవసరమని జనవి జ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ కార్య దర్శి మురళీధర్ అన్నారు. జెవివి నగర కమిటీ ఆధ్వర్య ంలో న్యూ టౌన్ జూనియర్ కాలేజీలో శుక్రవారం విద్యార్థులకు శాస్త్రీయ అవగాహనపై సదస్సును నిర్వహించారు. ప్రిన్సిపాల్ రమణకుమార్ అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా మురళీధర్ పాల్గొనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ పురోగతికి అడ్డంకిగా ఉ న్న మూఢాచా రాలను శాస్త్రీయ దృక్పథం ద్వారా మాత్రమే ఎదుర్కొనగలమని ఆయన అన్నారు. పుట్టుకతో వీల్ చైర్‌కు పరిమితమైన స్టీఫెన్ హ్యాకింగ్ గొప్ప సిద్ధాంత కర్తగాను, భౌతిక శాస్త్రవేత్తగాను, ప్రఖ్యాత కేంబ్రిడ్జి విశ్వవిద్యా లయంలోని కాస్మాలజీకి రీసెర్చ్ డైరెక్టర్‌గా పని చేశారని నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెవివి నగర అధ్యక్షుడు రామిరెడ్డి, సహాయ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన వైఎస్ఆర్‌టిఎఫ్ నేత కె.ఓబుళపతి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

హైదరాబాద్‌లో వైఎస్ఆర్‌సిపి రాజ్య సభ సభ్యులు, వైఎస్ఆర్‌సిపి అనుబంధ సంఘాల రాష్ట్ర ఇన్‌చార్జ్ వేణుంభాకం విజయసాయిరెడ్డిని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీఎఫ్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబుళపతి మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ముఖ్య మంత్రి ఆదేశాల మేరక

హంపాపురంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం
.. వైఎస్ఆర్ వాల్త్ క్లీనిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే తోపుదుర్తి

సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోనే హంపాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ భవనా లను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి శుక్రవారం ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని ప్రజల వాకిట్లోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డిదే అన్నారు. సచివాలయాలను ఏర్పాటు చేసి వాలెం టీర్ల ద్వారా సంక్షేమ పథకాలను నేరుగా ఇంటింటికీ అందిస్తున్నారు. పట్టా లు లేని వారికి పట్టాలు, ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు ఇస్తున్నాం. ముఖ్యమంత్రి తీసుకొచ్చిన సచివాలయాలు, వాలెంటీర్ల వ్యవ స్థలను దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు చూస్తున్నాయి. తమిళనాడు రా ష్ట్రంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద 600 సచివాల యాలు ఏర్పాటు చేస్తున్నారు. మన రాష్ట్రంలో 15 వేల సచివాల యాల ద్వారా సంక్షేమ పథకాలు, అభి వృద్ధి పనులు చేపడున్నాం. మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్దిదా రుల బ్యాంకు ఖాతాల్లోకే వివిధ పథకాల సొమ్మును జమ చేస్తున్నాం. నాడు నేడు కార్యక్రమం ద్వారా చిన్న చిన్న ప్రభుత్వ స్కూళ్లను సైతం కార్పొరేట్ స్థాయి స్కూళ్లుగా మార్చేశారు. ఇవన్నీ ప్రజలు గమ నిస్తున్నారు. ఏకపక్షంగా రాజన్న బిడ్డను మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పి టిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, బిఎల్ఎలు, మండల నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బం ది, వాలెంటీర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మద్యపాన నిషేదం హామీ అమలు ఏమైంది..?
- విచ్చల విడిగా కర్ణాటక అక్రమ మద్యం - ఎన్నికల్లో పాల్గొనము అని చెప్పిన మాటకు కట్టుబడి ఉంటారా..
- వైసీపీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు - మీడియా సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్

మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

2019 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మద్యపానం నిషేదం గురించి విడతల వారీగా, దశల వారీగా అమలు చేస్తామన్న హామీ ఏమైందని టిడిపి నియోజ కవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ వైకాపా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం పట్టణంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వైకాపా ఇచ్చిన మద్యపాన నిషేదం హామీ నాలుగున్నర సంవత్సర కాలంలో వారు మాట్లాడిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని ఆరోపించారు. అభివృద్ధి చేశాం.. ఇచ్చిన హామీలను 100 శాతం చేశామని, ఇవ్వనటువంటి హామీలను అమలు చేశా మని, గొప్పలు చెప్పుకు నే వైసీపీ ప్రజా ప్రతినిధులు ప్రజలకు సమా ధానం చెప్పాలని టిడిపి పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. మద్యపాన నిషేదం మీద వైకాపా గత సార్వత్రిక ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఎంత వరకు నెరవేర్చారని ప్రశ్నించారు. సంవత్సరానికి 20శాతం మద్యం శాత మును తగ్గిస్తూ వస్తూ 5 సంవ త్సరాల కాలంలో పూర్తి స్థాయి మద్యపానం నిషేదం చేసి మాత్రమే ఓట్లు అడుగుతామని మాటలు చెప్పిన జగన్‌మో హన్‌రెడ్డి, ఎన్నికల మేనిఫెస్టోను నిజంగా పాటించబోతున్నారా అని ప్రశ్నిం చారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల సమయానికి వైసీపీ తరపున పోటీ చేసే అభ్యర్థులు జగన్‌మోహన్‌రెడ్డి మద్య పాన నిషేదం అమలు చేయకుండా ఓట్లు అడగము, ఎన్నికల్లో పాల్గొనమని మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉంటారా అని తెలిపారు. నాలుగున్నర సంవత్సరం తర్వాత మాతోపాటు ప్రజలం దరూ గమనిస్తున్నారని, 20 శాతం తగ్గిస్తామని చెప్పిన జగన్ కదిరి యూని ట్ తీసుకుంటే 20 శాతం మ ద్యం షాపులు పెంచారని పేర్కొ న్నారు. బెల్టు షాపుల గురించి మాట్లాడి, డ్యాన్సు వేసిన రోజా కర్ణాటక రాష్ట్రం నుంచి విచ్చల విడిగా అక్రమ మద్యం వస్తున్న పరిస్థితులను చూడాలని తెలిపా రు. వైసీపీ వారు అక్రమంగా వ్యాపారాలు చూసుకుంటున్నారని దీని ముందు ప్రజా ప్రతినిధులు స్పందించ లేదన్నారు. ఇచ్చిన హామీలను 100 శాతం పై మేరకు అమలు చేశామని గొప్పలు చెప్పుకునే ప్రజా ప్రతినిధి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాం డ్ చేశారు. ప్రజలను వచ్చే రోజుల్లో చైతన్య పరుస్తామని ఎక్కడ కూడా ప్రజలు వైకాపాను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే మద్యపాన నిషేదం హామీ అమలుపై బహిరంగ చర్చకు సిద్దమా అని సవాల్ విసిరారు. టిడిపి పార్టీ శ్రేణులకు ఒక్కటే చెప్పబోతున్నా పూలే విగ్రహం వద్ద చంద్రబాబు ఏదైతే చెప్పినారో కచ్చితంగా అమలు కాబోతోందని, అర్థం చేసుకోవాలని తెలిపారు. వైకా పా కన్ఫ్యూ జన్‌లో పడవద్దని, వారు ఏర్పాటు చేసిన కార్యక్ర మాలను నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయ కులు డైమండ్ ఇర్ఫాన్, రాజ శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నిండాలంటే సీఎంగా జగనన్నే కొనసాగాలి
- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

సభలో మాట్లాడుతున్న విశ్వేశ్వర్‌రెడ్డి

డిస్ప్లే బో ర్డును ఆవిష్కరిస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, డిసెంబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండూ వైఎస్ఆర్ సిపితోనే సాధ్యమని ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బెలుగుప్ప మండల పరిధిలో గుండ్లపల్లి గ్రామంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని వైఎస్ ఆర్‌సిపి జెండా ఎగుర వేశా రు. అనంతరం ఆ గ్రామానికి సంబంధించిన 16 కోట్లు డిస్ప్లే బోర్డును సర్పంచు పురుషోత్తం, వైస్ ఎంపిపి సురేఖమ్మ ఆవి ష్కరి ంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదల జీవితా ల్లో వెలుగులు నిండాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ము ఖ్య మంత్రిగా కావాల్సిన ఆవస్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో సచి వాల య వ్య వస్థ ఏర్పాటుతో 4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి జగన్‌వె హన్‌రె డ్డి యువ తకు అండగా నిలిచారని, పాదయాత్రలో ఇచ్చిన హామీలన్ని 99 శాతం అ మలు చేసి తన విశ్వసనీయతను తెలియజేశారన్నారు. కుల, మతాలు, పార్టీ లకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. గతంలో టీడీపీ పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు చేశారని, ఇప్పుడు 2024 ఎన్నికల్లో బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మం లో వాగ్దానాలు చేస్తూ ప్రజల వద్దకు వెళ్తున్నారని అనంతరం ఇప్పుడున్న ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ నాలుగున్నర సంవ త్సరాల నుంచి బెలుగుప్ప మండలంలో కనిపించకపోయినా ఇప్పుడు ఎన్ని కల సమయంలో మండలంలో పర్యటిస్తూ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ ప్రచారం చేస్తు న్నారన్నారు. పచ్చి అపద్దాలు చెబుతూ ఓట్లు దండుకోవడానికి పయ్యావుల కేశవ్ పావులు కదు పుతున్నారని, వారి మాటలను నమ్మవద్దని మాజీ ఎమ్మె ల్యే, ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభి ంచారు. రైతు భరోసా కేంద్రంలో ఉండే వ్యవ సాయ అధికారులకు ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, జడ్పిటిసి త్రిలోక్‌నా థ్‌రెడ్డి, వైస్ ఎంపిపి సురేఖమ్మ, వైస్ ఎంపిపి గోపాల్, మండల కన్వీనర్ మచ్చన్న, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, సర్పంచులు రామిరెడ్డి, పెద్దన్న, మారుతిరెడ్డి, రుద్రానంద, ఎంపిటిసిలు ప్రసాద్, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలిం గప్ప, ఆవులన్న సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీని వాసులు, సర్పంచు రమేష్, గజేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, మహేష్, తిప్పే స్వా మి, హనుమంతు, ఈఆర్‌డిఓ మాధవరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీభగవతి మారెమ్మ, శ్రీ సౌమ్య కాళీమాత, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాల ప్రతిష్ట
.. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

వివిధ శుభాకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి దృశ్యాలు

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండల పరిధి లోని గంగినేపల్లి తండా లో శ్రీభగవతి మారెమ్మ దేవతా.. శ్రీసౌమ్య కాళికామా త అలా గే, సంత్‌శ్రీసేవాలాల్ మహా రాజ్, నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్టా పన మహోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవ వేడుకలకు, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాకతో ఆలయ కమి టీ సభ్యులు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అమ్మవారి కృప గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకు న్నారు. ఈ కార్యక్రమ ంలో కన్వీనర్ నర్సిరెడ్డి, జడ్పిటిసి గోవిందరెడ్డి, ఎంపిపి మజ్జిగ అంజలి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గం, డిసెంబర్ 01 ప్రభాతవార్త:

ప్రపంచ ఎయిడ్స్ దినోత్స వాన్ని పురస్కరించు కొని పట్ట ణంలో విద్యార్థులతో కలిసి ప్ర భుత్వ విప్ కాపు రామచం ద్రా రెడ్డి ఎయిడ్స్‌పై మాస్ ఎడ్యు కేషన్ ఐసిటిసి విభాగం ఆధ్వ ర్యంలో అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా శుక్రవారం అర్‌అండ్‌బి అతిథి గృహం నుండి అవగా హన ర్యాలీని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి జెండా ఊపి ప్రారంబించారు. ఈ ర్యాలీ స్థానిక అర్‌అండ్‌బి అతిథి గృహం నుండి అనం తపురం రోడ్డు మీదుగా వినాయక సర్కిల్ వరకు సాగింది. ఎయిడ్స్ వ్యాధి సోకకు ండా పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపిద్దామని, ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రభు త్వ విప్ సూచించారు. ఎయిడ్స్ విధ్వంశాన్ని నివారిద్దాం.. నిరంతరం జాగరుకత నింపుద్దాం అన్న నిదానంతో ఈ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు వలీబాషా, శ్రీనివాస్‌యాదవ్, వైసీపీ కౌన్సిలర్లు, నాయకులు, ఐసిటిసి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, సచి వాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లు
- ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి

ఇంటి స్థలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

పేదలందరికీ ఇంటి పట్టాతోపాటు ఇండ్లు నిర్మించి ఇవ్వడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా సర్వే నెంబర్ 21లో పేదలకు పంపిణీ చేస్తున్న స్థలాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21వ తేది నాటికి పేదలకు ఇంటి పట్టాల స్థలాలను అందజేస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పేదలందరికీ ఇంటిని అందజేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారన్నారు. లే ఔట్లలో రాల్లు, కంప చెట్లను తొలగింపుకు అవసరమైతే మిషన్లను సమ కూర్చు కోవాలని సూచించారు. ఇంటి పట్టాల పంపిణీలో అలసత్వం చూపకుండా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త సాధిక్, పట్టణ అధ్యక్షులు జీలాన్, వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వసత గృహాల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయండి - ఎంపి గోరంట్ల మాధవ్

మాట్లాడుతున్న ఎంపి గోరంట్ల మాధవ్, కలెక్టర్ పి.అరుణ్‌బాబులు

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 01, ప్రభాతవార్త ప్రతినిధి:

హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి, ఎస్‌సి, ఎస్‌టి స్మశాన వాటికల కొరకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అందుకు అవసరమైన ఎంపిల్యాడ్స్ నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఎంపి గోరంట్ల మాధవ్ సంబంధిత అధికా రులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హా లు నందు శ్రీసత్యసాయి జిల్లా విద్యాభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం హిందూపురం పార్లమెంట్ సభ్యులు, దిశ ఛైర్మన్ గోరంట్ల మాధవ్ అధ్య క్షతన నిర్వహించారు. శ్రీసత్యసాయి జిల్లాను అగ్రసా నంలో నిలబెట్టడానికి అధికారులందరూ సంపూర్ణ సహకా రాలు అందిం చాలని కోరారు. పార్లమెంట్‌నియోజకవర్గ పరిధిలోని ఎస్‌సి, ఎస్‌టి కాలనీల్లో మౌళిక సదు పాయాలు, వివిధ తండాలలో త్రాగునీటి సౌకర్యం, రోడ్డు వసతి, స్మశాన వాటిక అభివృద్ధి తదితర వాటికి ఎంపి ల్యాండ్స్ నిధులు మంజూరుచేయడం జరుగు తుందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఎంపి ల్యాండ్స్ క్రింద జిఆల్లలో 232 పనులు గుర్తించడం జరిగిందని, ఇందులో రూ. 13.90 కోట్లు ఆమెదిం చడం జరిగిందన్నా రు. ఇప్పటికే 140 పనులు పూర్తి చేశామని, ఇందుకు రూ.10.40 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఇం కా 82 పనులు వివిధ దశల్లో జరుగుతున్నాయని, పెనుకొండ నియోజక వర్గంలో 197 పను లు ఆమోదించగా 118 పనులు పూర్తి చేశామని, 73 పనులు పెండి ంగ్‌లో ఉన్నాయన్నారు. జిల్లా లో ఎంపి ల్యాండ్స్ కింద మం జూరైన పనులను ఎలాంటి అలసత్వం లేకుండా పూర్తి చేయాలని, అవస రమైన నిధులు అందు బాటులో ఉన్నాయ న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిపిఆర్ గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్లు డిఇలు, ఎఇలు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రోజూ గ్రౌండ్ ప్రాక్టీస్ మరువద్దు - జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పరేడ్ మైదానంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పోలీస్ దర్బార్‌లో సమస్యలను ఆలకిస్తున్న ఎస్‌పి

పుట్టపర్తి, డిసెంబర్ 01, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయ డం వల్ల శరీర ధృఢత్వంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి రోజూ గ్రౌండ్ ప్రాక్టీస్‌ను మరువద్దని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సూచించారు. శుక్రవారం ఎఆర్ సాయుధబలగాలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, హోంగార్డ్ సిబ్బంది, పుట్టపర్తి అర్బన్, రూరల్ స్టేషన్ పరిధి లోని పోలీస్ సిబ్బందితో నిర్వహించిన పరేడ్‌ను జిల్లా ఎస్‌పి ఎస్.వి. మాధవ రెడ్డి తనిఖీ చేశారు. పరేడ్ అనేది క్రమశిక్షణకు నిదర్శన మని, పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో పరేడ్ యొక్క ఆవశ్యకత ఎంతై నా ఉందన్నారు. సిబ్బంది అందరూ నెలలో కనీసం రెండుసార్లయినా పరేడ్‌లో పాల్గొనేలా అలవర్చు కోవాలన్నారు. చిన్నఅవాంతరాలు ఎదురైనా సిబ్బంది అందరూ కూడా ఎంతో అద్భుతంగా పరేడ్ నిర్వ హిస్తున్నారన్నారు. జిల్లా పోలీసులు అందరూ ఆరోగ్యంపట్ల పూర్తిజాగ్రత్తలు తీసుకోవాలని, మీ ఆరోగ్యం బాగున్నప్పుడే మీ కుటుంబాలు బాగుంటాయని, సిబ్బంది అందరూ ఆరోగ్యంగా ఉండి తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించినప్పుడే సమాజం కూడా శాంతియుతంగా ఉంటుందన్నారు. . ఈ పరేడ్ నందు ఎస్‌పితో పాటు ఎఆర్ డిఎస్‌పి జడ్ .విజయ్‌కుమార్, ఆర్‌ఐలు టైటాస్, రాజశేఖర్‌రెడ్డి, ఆర్ ఎస్‌ఐలు వెంకటేశ్వర్లు, రాజు, ప్రదీప్ సింగ్, ఇతర ఎఆర్ సిబ్బంది, హోం గార్డులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, పోలీస్ బా ్యండ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏ కష్టం ఉన్నా నాదృష్టికి తీసుకురండి : పోలీస్ సిబ్బందికి ఏ కష్టం వచ్చినా విధుల్లో లేదా ఇతర విషయాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తా నని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి మాధవ రెడ్డి తెలియజేశారు. శుక్ర వారం పుట్టపర్తి పరేడ్ మైదానంలో పోలీస్ దర్బార్ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పోలీసులు తమ సమస్యలను ఎస్‌పి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల భద్రతను కాపాడే పోలీస్ సిబ్బందికి సమస్యలు ఉంటే వాటిని తీర్చే బాధ్యతను జిల్లా పోలీస్ అధికారిగా తనపై ఉందన్నారు. నేరుగా ప్రతి ఒక్కరి నుండి ఎస్‌పి సమస్యలు విని స్నేహపూర్వకంగా పలుకరిస్తూ వాటిని తప్పక పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎఆర్‌డిఎస్‌పి జడ్‌విజయ్‌కుమార్, ఆర్‌ఐలు టైటాస్, రాజశేఖర్ రెడ్డి, ఆర్‌ఎస్‌ఐలు వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే హెచ్ఐవి నియంత్రణ సాధ్యం - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

హెచ్ఐవిపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పుట్టపర్తి, డిసెంబర్ 01, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ హెచ్ఐవిపై అవగాహన కలిగిఉండడం ద్వారానే దానిని నియంత్రించడం సాధ్యమౌతుందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ నుండి సత్యమ్మ గుడివరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యంగా యువతలో ఏయిడ్స్ పట్ల అవగాహన పెంపొందించాలన్నారు. అనంతరం ర్యాలీ సత్యమ్మగుడి వద్దకు చేరుకొని అక్కడ మానవాహారం ఏర్పాటు చేశారు. అక్కడ జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధి కారి ఎస్.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో హెచ్ఐవి ఏయిడ్స్‌పై అవగా హన కల్పించేందుకు గత నెల 20వ తేది నుండి అనేక కార్యక్రమాలు చేపట్ట డం జరిగిందన్నారు. ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు హెచ్ఐ విపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వక్తృత్వ, వ్యాసరచన వంటి పోటీలు నిర్వహిస్తు న్నా మని, హైరిస్కు గ్రూపు వారికి అవగాహన కల్పించే దుకు ముగ్గుల పోటీలు నిర్వహి ంచి విజేతలకు ప్రశంసా పత్రా లు, జ్ఞాపికలు ప్రధానం చేయ డం జరిగిందన్నారు. ర్యాలీ అనంత రం జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా లో మెరుగైన పనితీరు కనబరచిన హెచ్ఐవి పరీక్షా కేంద్రాలు, ఎఆర్‌టి కేంద్రాలు, స్వచ్ఛంధ సంస్థల సిబ్బందికి ప్రశంసా పత్రాలు,జ్ఞాపికలు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి అందజేశారు.

దొంగ ఓట్లు కాపాడు కునేందుకే పయ్యావుల కేశవ్ తాపత్రయం
- బెదిరింపులకు లొంగకుండా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి - మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలో పయ్యావుల కేశవ్ తమ అనుకూల దొంగ ఓట్లను కాపాడుకునేందుకే తాపత్రయ పడుతూ అధికారులను బ్లాక్ మెయి లింగ్ చేస్తున్నారని, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించారు. జిల్లా వైకా పా కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి రాష్ట్ర బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ కెవి.రమణ, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు వీరతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విశ్వే శ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. పయ్యా వుల కేశవ్ రానున్న ఎన్నికల్లో ఓటమి తప్ప దన్న భయంతో ముందుగానే సాకులు వెత్తుకుంటున్నారని విమర్శిం చారు. ఇందులో భాగంగా గతంలో తాను దొంగ ఓట్లతో గెలిచిన తీరు వల్ల మరోమా రు తాను నమోదు చేయిం చుకున్న దొంగ ఓట్లు పోతాయన్న భయం ప య్యావుల కేశవ్‌లో స్పష్ట ం కనిపిస్తోందన్నారు. గతంలో చనిపోయిన తమ అన్న, నాన్న ఓట్లను కూడా వేయించుకున్న చరిత్ర పయ్యావుల కేశవ్‌కి ఉందని విమర్శించారు. ఉరవ కొండ నియోజకవర్గంలో ఏనాడూ కనిపిం చకుండా కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఓటర్లుగా కనిపించే వారు పయ్యావుల కేశవ్ నమోదు చేయించిన వారు వేలల్లో ఉన్నారన్నారు. అలాం టి వారందరినీ ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని ఆధారాల తో సహా ఎన్నికల కమిష న్‌కు అందించడం జరిగిం దన్నారు. అయితే ఆ ఓట్లను తొలగించకుండా అధికా రులను బెదిరిం పులకు పాల్పడే రీతిలో పయ్యా వుల కేశవ్ వ్యవ హరి స్తున్నారని స్పష్టం చేశారు. ఎన్నికల అధి కారులు కూడా పయ్యావుల కేశవ్ బె దిరింపులకు భయప డకుండా నిష్పక్ష పాతంగా ఓటర్ల జాబితాపై విచారణ జరిపించి నకిలీ ఓట్లను తొలగించాలని ఆయన సూచిం చారు. పయ్యావుల కేశవ్ బెదిరింపులపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. నిష్పక్ష పాతంగా పని చేసే అధికారులకు తాము అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

నియోజకవర్గంలో దొంగ ఓట్లను పూర్తిగా నిర్మూలించాలి - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ధర్మవరం,డిసెంబర్ 1,ప్రభాతవార్త: ధర్మవరం నియోజకవర్గంలో దొంగ ఓట్లను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని,దొంగ ఓట్లు సమాజానికి ఎంతో హానికరమని ఎమ్మెల్యే కేతిరెట్టి తెలిపారు.ఈ సందర్భంగా వారు తమ స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 25 వేలకు పైగా దొంగ ఓట్లను ఆధారాలతో సహా ఈఆర్‌ఓకు అందించడం సరిగిందని అయినప్పటికి వాటిని నిర్మూలించడంలో అలసత్వం జర